ప్రజాశక్తి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వారిద్దరి మధ్యే ప్రధాన పోటీ

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలపడుతున్న కెఎస్ లక్ష్మణరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్
- టిడిపిలో పెరుగుతున్న అంతర్గత సమస్యలు
- నరేంద్ర కుమార్‌తో దేవినేని ఉమా భేటి - రాజీ ప్రయత్నాలు విఫలం

చేబ్రోలులో టిడిపి శ్రేణులతో దేవినేని ఉమా సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

లక్ష్మణరావుకు మద్దతుగా కుంచనపల్లిలో ప్రచారం

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్య జరగనుంది. మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 10 మంది అభ్యర్థుల నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించగా 30 మంది నామినేషన్లను ఆమోదించారు. కాగా ఈనెల 13వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ప్రధాన అభ్యర్థులైన కెఎస్ లక్ష్మణరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్లను ఆమోదం పొందాయి. వీరిద్దరు ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం గుంటూరులో లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమానికి పట్టభద్రులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఆయనకున్న ఆదరణ ఏమాత్రమూ తగ్గలేదని సోమవారం నిర్వహించిన నామినేషన్ల సభ, ర్యాలీ నిరూపించాయి. మరోవైపు 14 ఏళ్ల ఎమ్మెల్సీగా పనిచేస్తున్న లక్ష్మణరావు వివాదాలకు దూరంగా ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారన్న పేరుంది. అంతేగాక నిజాయితీగా పనిచేయడం, వివిధ తరగతుల ప్రజా సమస్యలపై వివిధ వేదికలపై స్పందించడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ప్రజలతో ఉన్న సత్సంబంధాలు ఆయనుకు కలిసొచ్చే అంశంగా చెబుతున్నారు. తనకున్న ప్రజా

▶ 2లో

నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిశీలకులు, రిటర్నింగ్ ఆఫీసర్ తదితరులు

30 నామినేషన్ల ఆమోదం

ముగిసిన పరిశీలన - 13వ తేదీ వరకూ ఉపసంహరణకు గడువు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ముగిసింది. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎన్నికల పరిశీలకులు వి.కరుణ, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నామినేషన్ల పరిశీలన చేపట్టారు. మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 10 మంది అభ్యర్థుల నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. 30 మంది నామినేషన్లను ఆమోదించారు. కాగా ఈనెల 13వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ప్రధాన అభ్యర్థులుగా పోటీ పడుతున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం (పిడిఎఫ్) అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్లను ఆమోదించారు. కార్యక్రమంలో జెసీ ఎ.భార్గవ్‌తేజ, సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఒ షేక్.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఆమోదించిన నామినేషన్లు...

కనకం శ్రీనివాసరావు, ఎంర్రెడ్డి శివారెడ్డి, గుడిస రాంబాబు, బొట్ల శివసత్యనారాయణ, గునుకుల వెంకటేశ్వర్లు, గౌతుకట్ల అంకమ్మరావు, డేగల సైదారాజు, కందుల వెంకటరావు, చుండూరు సత్యబాల సుందర రామశర్మ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాంప్రసాద్, బాలకృష్ణ మంత్రి, మేరిగ మోహనరావు, మురుకొండ చంద్రశేఖర్, గంటా మమత, కె.ఎస్.లక్ష్మణరావు, గుమ్మా శ్రీనివాసరావు, ఉమర్ బాషా షేక్, తిరువీదుల శారద, వినయ్‌కుమార్ తంబి ఎమ్మిల, గంగోలు శామ్యూల్, అహ్మద్ షేక్, అరిగల శివరామప్రసాద్, రామకోటయ్య మద్దుమల, దారా విక్రమ్, వై.శోభారాణి, రాధాకృష్ణమూర్తి దుక్కిపాటి, అన్నవరపు ఆనంద్‌కిషోర్, దీపక్ పులుగు ఉన్నారు.

తిరస్కరణకు గురైన వారు..

పప్పూరి వెంకట అశోక్, అనిల్‌కుమార్ జాలాది, ఆలపాటి మాధవి, బసవ వంశీకృష్ణ, అంబళ్ల రాజకుమార్, ఏడుకొండలు వరగాని, పి.ఎస్.వి.ఎన్.హరికిషన్, లింగం జాన్‌బెన్నీ, చిలకా వెంకయ్య, షేక్ కరిముల్లా ఉన్నారు.

ఉద్యోగులకు నష్టం చేసేలా ప్రభుత్వ నిర్ణయాలు

- జీవో 2ను ఉపసంహరించుకోవాలి - ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిూస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు - ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు ఓటేయాలని పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విలేకర్లతో మాట్లాడుతున్న ఎవి నాగేశ్వరరావు తదితరులు

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, కార్మిక, కర్షకులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తామని బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకూ నష్టం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిూస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల

▶ 2లో

చేతినిండా పని దొరక్క.. కడుపు నిండా అన్నం తినక..

4లో

చుట్టుముట్టి దాడి.. జింక పిల్ల మృతి..

ప్రజాశక్తి - దాచేపల్లి

దారితప్పి అడవి నుండి బయటకు వచ్చిన జింక పిల్ల మృత్యువాత పడింది. మండలంలోని తంగెడలో మంగళవారం వెలుగు చూసిన ఘటనపై వివరాల ప్రకారం.. గ్రామ సచివాలయం వద్ద జింక పిల్ల మృతదేహం పడి ఉండడాన్ని ఉదయంపూట స్థానికులు గమనించి అటవీ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారొచ్చి జింకను పరిశీలించి దాచేపల్లి పశు వైద్యులు డాక్టర్ నార్ల చెన్నయ్యను పిలిపంచగా ఆయనొచ్చి జింకను పూర్తిగా పరిశీలించారు. అటవీ శాఖాధికారుల సమక్షంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారులు మాట్లాడుతూ తంగెడ గ్రామానికి అటవి

▶ 2లో

మృతి చెందిన జింకను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు, వైద్యులు

WANTED

ప్రజాశక్తి దినపత్రిక

గుంటూరు సిటీ, మంగళగిరి, మాచర్ల లలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.

➡ గుంటూరు సిటీ - సబ్ ఎడిటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
➡ మంగళగిరి - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
➡ మాచర్ల - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.

గుంటూరులో పనిచేయుటకు యాడ్ డిజైనర్ కావలెను

ప్రజాశక్తి కార్యాలయం
2/18, బ్రాడీపేట, గుంటూరు.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్:
94900 99 225

వారిద్దరి మధ్యే ప్రధాన పోటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధాలతో ప్రచారంలో దూసుకు పోతున్నారు. వివిధ కార్పోరేట్ సంస్థల నిర్వాహకుడిగా మాజీ మంత్రి అలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు టిడిపిలో కూడా కొంత ఇబ్బందికరమైన వాతావరణం కొనసాగుతోంది. ప్రచారంలో వేగంగా ఉన్నా కొంత మంది ప్రజా ప్రతినిధులతో ఆలపాటికి పొసగడం లేదు. ప్రధానంగా పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రతో చాలా కాలంగా విభేదాలున్నాయి. గత నాలుగు నెలలుగా ఎమ్మెల్సీ ఎన్నికలపై కసరత్తు చేస్తున్న ఆలపాటి ఇంత వరకు స్వయంగా వెళ్లి పొన్నూరు నియోజకవర్గంలో సమావేశాలు పెట్టలేకపోయారు. మాజీ మంత్రి దేవినేని ఉమా గత రెండు రోజులుగా ఆలపాటి తరుఫున పెదకాకాని, పొన్నూరు, చేబ్రోలులో పర్యటిస్తున్నా ఆయన వెంట నరేంద్ర కుమార్ పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం గుంటూరులో దూళిపాళ్ల నరేంద్ర కార్యాలయానికి దేవినేని ఉమా వచ్చి ఎమ్మెల్యే నరేంద్రతో భేటీ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజా, ధూళిపాళ్ల నరేంద్ర మధ్య రాజీకి ప్రయత్నించగా ఆయన ప్రతిపాదనలకు నరేంద్ర ససేమిరా అన్నారు. తాను తేల్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని, పార్టీ అగ్రనేతల వద్ద తేల్చుకుంటానని నరేంద్ర అన్నట్టు తెలిసింది. ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో సమన్వయం చేసేందుకు పార్టీ దూతగా గుంటూరు వచ్చిన దేవినేని ఉమాకు సానుకూల ఫలితాలు రాకపోగా తనను ఆలపాటి సంప్రదించినట్టు, రాజీపడ్డట్టు కొంత మంది తనపై చేసిన ప్రచారాన్ని నరేంద్ర ఖండించారు. ఈ ప్రచారం చేసే వారు తనను సంప్రదించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఆలపాటి నరేంద్ర మధ్య మాటలు లేవు. అలాగే పలు నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులు కూడా అంటీముట్టన్నట్టు వ్యవహరిస్తున్నారని ప్రచారమవుతోంది. ఆలపాటి గెలిస్తే తమ ఉనికికి ఇబ్బంది వస్తుందనే భయం వారిని వెంటాడుతోంది. అందరూకలిసి పనిచేస్తున్నట్టు పైకి కన్పిస్తున్నా అంతర్గతంగా కూటమిలో ఆయనకు పలు సమస్యలు వెంటాడుతున్నాయి.

ఉద్యోగులకు నష్టం చేసేలా ప్రభుత్వ నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పిడిఎఫ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిమిత్తం ఆయన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. 2008 నుండి అమలులో ఉన్న మినిమం టైమ్ స్కేల్ అమలు సరికాదంటూ కూటమి ప్రభుత్వం జీవో 2ను విడుదల చేయటం దుర్మార్గమన్నారు. 1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులున్న ఒక శాతం మార్జిన్‌తో పని చేస్తున్న ప్రభుత్వ రంగ ఆప్కాస్‌ను రద్దుచేసి 4 శాతం మార్జిన్ ఇచ్చేలా ప్రైవేటు కాంట్రాక్టర్ల ద్వారా ఉద్యోగులను నియమించే నిర్ణయం సరికాదన్నారు. ప్రైవేట్ విధానంలో ఉంటే కార్మికులకు, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావని, రూ.100 కోట్ల పిఎఫ్ బకాయిలను ఎగ్గొట్టారని చెప్పారు. ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయరని, అనారోగ్యం బారిన వారు ఉద్యోగులు, కార్మికులకు వైద్యం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పారు. ఆప్కాస్‌ను రద్దు చేయడమంటే 2.40 లక్షల మంది కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడమేనని, వారి భవిష్యత్‌ను అంథకారంలోకి నెట్టడమేనని అన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు నాయుడు పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. జీవో 2ను రద్దు చేసి మినిమం టైం స్కేల్ అమలయ్యే విధానాన్ని కొనసాగించాలన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తమ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు అవసరం....

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి రాష్ట్రం నుండి పిడిఎఫ్ అభ్యర్థులు నిరంతరం కృషి చేశారని, హక్కులు, డిమాండ్ల సాధనకు మండలిలో తమగళం వినిపించారని ఎవి నాగేశ్వరరావు తెలిపారు. అటువంటివారిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. చిరుద్యోగులు, కార్మికుల పక్షాన నిలిచే పిడిఎఫ్ అభ్యర్థులకు అందరూ మద్దతుగా నిలవాలన్నారు. పల్నాడు జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారం మార్గాలకు ప్రభుత్వాలకు సూచన చేయగల సామర్థ్యం ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయడం ద్వారా గెలిపించి మండలికి పంపించాలని కోరారు. ఎపి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, సమగ్ర శిక్ష ఉద్యోగుల ఫెడరేషన్, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు జెఎసి తరఫున పిడిఎఫ్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు తెలిసినవారు, మేధావులు, పోటీ చేయాల్సిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి రాజకీయ నిరుద్యోగులను, వ్యాపారాలు చేసుకునే వారిని, వైద్యాన్ని వ్యాపారంగా మార్చిన వారిని అభ్యర్థిగా నిలిపిందని అన్నారు. ఓటుకు రూ.5 వేలు ఇస్తామని పట్టభద్రులను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పన సంపద సృష్టి అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్న టిడిపి అభ్యర్థులకు చైతన్యవంతంగా పట్టభద్రులు బుద్ధి చెప్పాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోగా ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టడం ఏ మాత్రం సరికాదన్నారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేస్తే నిరుద్యోగులు రోడ్డున పడటం ఖాయమని, ప్రభుత్వాలను నిలదీసి ఒత్తిడి చేసే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు అవసరమని చెప్పారు. మినిమం టైం స్కేల్, హక్కుల సాధన కోసం పోరాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు నాయకులు జి.మల్లేశ్వరి, సిలార్ మసూద్ పాల్గొన్నారు.

చుట్టుముట్టి దాడి.. జింక పిల్ల మృతి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతం దగ్గరగా ఉండటంతో దారితప్పిన జింక పిల్ల ఇటుగా వచ్చి ఉంటుందని, దీన్ని చూసిన కుక్కల గుంపు ఒక్కసారిగా దాడి చేసి చంపి ఉంటాయని చెప్పారు. కుక్కల కంటే జింక వేగంగా పరిగెత్తగలిగే సామర్థ్యం ఉన్నా కుక్కలు చుట్టు ముట్టడంతో ఎటూ వెళ్లలేని పరిస్థితి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం జింకను అడవిలోకి తీసుకెళ్లి దహనం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ విజయలక్ష్మి, ఎఫ్ఆర్ఒ విజయకుమారి, ఎఫ్‌బిఒ బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో అడవి ఉంటుంది. పాముల వంటివి అప్పుడప్పుడూ రావడం మినహా అటవీ జంతువులు, ముఖ్యంగా జింకలు ఎప్పుడూ ఇలా గ్రామంలోకి వచ్చిందని లేదని స్థానికులు చెబుతున్నారు.

తోపులాటలో ఒకరు మృతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక కర్రి మోహన్రావు, బత్తుల రత్తయ్య మధ్య గొడవ మంగళవారం తోపులాటకు దారి తీసింది. ఈ తోపులాటలో మోహన్‌రావు (50) కిందపడ్డాడు. అప్పటికే గుండె సమస్య ఉన్న ఆయన మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యారి మృతి

ప్రజాశక్తి నాదెండ్ల

రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి మతి చెందిన సంఘటన మండలంలోని చందవరం-సాతులూరు గ్రామాల మధ్య రైస్ మిల్లులు సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాలు ప్రకారం చందవరానికి చెందిన గుంటి రాజేష్ (18) నరసరావుపేట కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు మంగళవారం తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై సాతులూరు వెళ్లి తిరిగి వస్తుండగా స్కూటీ అదుపుతప్పి రాయిని ఢీకొనటంతో రాజేష్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేష్ తండ్రి ఓ హాస్పిటల్ వద్ద సెక్యూరిటీగా పనిచేస్తుంటారు. తల్లి వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఉంటారు. చేతికంది వచ్చిన కొడుకు మృతి చెందటంపై తల్లిదండ్రులు రోధిస్తున్నారు.

చేబ్రోలులో మాజీ మంత్రి దేవినేని సమావేశం

ప్రజాశక్తి - చేబ్రోలు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా మంగళవారం చేబ్రోలు టిడిపి కార్యాలయములో పార్టీ నాయకులతో మాజీ మంత్రి వర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల భవిష్యత్ కార్యాచరణ పై ఈ సమావేశంలో నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో చేబ్రోలు మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రోసూరులో ఎమ్మెల్యే ప్రవీణ్ సమావేశం

ప్రజాశక్తి - క్రోసూరు : క్రోసూరు లోని జై భారత్ స్కూల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పై టీచర్లతో సమావేశంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. కార్య క్రమంలో వరప్రసాద్ బుజ్జి, ఏపూరి నాగేశ్వరరావు, కాంద్రు కాశయ్య, సలాం, మన్నెం శ్రీను, దూళ్ల సాంబయ్య, మొగల్ జానూ భారత్ స్కూల్ డైరెక్టర్ జైనేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పాసుపుస్తకం & టైటిల్ డీడ్ పోయినవి

మా తండ్రి గారైన గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామ కాపురస్తులు పూజల సుధాకర బాబు (లేటు) గారికి చెందియున్న గుంటూరు జిల్లా' తుళ్లూరు రెవెన్యూ మండలం, నెక్కల్లు గ్రామ సర్వే నెం 50 రులో య0.83 సెంట్లు భూమికి వారు మండల అధికారుల వారిచే ఖాతా నెం: 702 రూ తో భూమి పట్టాదారు పాసుపుస్తకము. భూమి యాజమాన్య హక్కు పత్రం వారి పేరున పొందియున్నారు. పైన పేర్కొన్న భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకము, భూ యాజమాన్య పత్రం(టైటిల్ డీడ్) ఒరిజినల్ మా తండ్రి గారి మరణానంతరం మా స్వాధీనములో ఉండియున్నవి, వాటిని తీసుకొని ది 21-01-2025 వ తేదీన నెక్కల్లు గ్రామము లోని మా ఇంటి నుండి పంచాయితీ ఆఫీసునకు వెళ్ళు మార్గమధ్యములో అవి ఎక్కడో జారిపడి పోయినాయి. మేము ఎంత వెదికినను అవి మాకు దొరక లేదు. కనుక ఎవ్వరికైనా దొరికినచో వారు 7036041127 ఫోన్ నంబర్ లో సంప్రదించమనవి.

పబ్లికేషన్
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
ఎ.ఎస్. నెం. 37/2022

గుర్రం వెంకట ప్రసాదరావు .... అప్పిలెంటు
అండ్
వసంతపు నరసింహారావు .... రెస్పాండెంటు
టు,
వసంతపు నరసింహారావు, తండ్రి : పెంచలయ్య, హిందువు, సా॥ 7/5వ లైను, శ్రీనగర్, గుంటూరు సిటీ, గుంటూరు జెసిజెసి.

ఈ నెంబరు అప్పీలులో అప్పిలెంటు శ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారు ఓ.యస్. 975/08 నెంబరు గల దావాపై ది. 04-03-2022వ తేదీన ఇచ్చిన జడ్జిమెంటుపై తమ కోర్టులో అప్పీలు చేసుకొనగా సదరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను నోటీసులు పంపించిననూ తీసుకోనందు వలన ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ చేయటమైనది. గాన మీరు ది. 05-03-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకో వలయును. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.
వాయిదాతేది : 05-03-2025

ఇట్లు
పడాల విజయకిరణ్,
ఎన్.శ్రీనివాసరావు,
అప్పిలెంటు తరఫు న్యాయవాదులు,
గుంటూరు. సెల్ : 9848996102.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1429/ 2021

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by it's Chief Manager ....Plaintiff
And
Chebrole Madhavi Sujatha….. Defendant
To.
Chebrole Madhavi Sujatha, W/o. Ramana, #25-17-412 5th Line, Srinivasarao pet,Guntur,

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:17-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-03-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.362/2023

బిట్వీన్ :
కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్ రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, ... వాది
వర్సెస్
బాణావత్ దేవలా నాయక్ .... ప్రతివాది
టు:
బాణావత్ దేవలా నాయక్, తండ్రి. బామనానాయక్, గుట్లపల్లి తండా గ్రామం, బొల్లాపల్లి మండలం, పలానాడు జిల్లా,

పై నెంబరు దావాలోని వాది కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్ నందు ప్రతివాది లోను తీసుకోని బాకీ కటకుండా కాలయాపనచేయుచు నందున సదరు బాకీ వశూలు నిమిత్తం వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు దావాను దాఖలు చేసుకొనినాడు. సదరు విషయాన్ని నీకు తెలియ జేయుటకు అనేక సార్లు నోటీసులు పంపినను నీవు కావాలని బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా ఉంటున్నందున సదరు విషయాన్ని నీకు తెలియ జేయుటకుశ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు ఈ పేపరు నందు ప్రకటించటమైనది.నీకు సదరు దావా విషయమై ఏమైనా అక్షేపణలు ఉన్న యడల వాయిదా రోజున అనగా ది.27-02-2025 ననీవు స్వయంగా కానీ లేదా వకీలుద్వారాగానీ పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10.30 గంటలకు హాజ రైనీ యొక్క ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినది. లేనియడల నీ యొక్క పరోక్షమందు సదరు దావాను విచారించి శ్రీ కోర్టువారు తీర్మానించుట జరుగునని ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా సదరు దావా విషయాన్ని నీకు తెలియ జేయటమైనది.
వాయిదా :27-02-2025

ఇట్లు
మీసాల శ్రీనివాసరావు,
అడ్వకేట్,
రైల్వేస్టేషన్ రోడ్, వినుకొండ
ఫోన్: 9491121163

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు నందు నరసరావుపేట.
EA No 234/2023 in E.P 1/2022, in OS 220/2008

Between:
కొలిశెట్టి శ్రీలక్ష్మి W/o ధర్మారావు .... DHR
AND
షేక్ సైదా సాహెబ్ (లేటు) మరియు
4 గురు ఇతరులు ....JDR
1) షేక్ సైదా సాహెబ్ (లేటు)
2) షేక్ రబియాబి W/o షేక్ సైదా సాహెబ్ (లేటు)
3) షేక్ జానీ భాషా S/o షేక్ సైదా సాహెబ్ (లేటు)
4) షేక్ బాజీ సైదా S/o షేక్ సైదా సాహెబ్ (లేటు)
5) షేక్ ఖాశింబి D/o షేక్ సైదా సాహెబ్ (లేటు)
R/o మిట్ట బజారు, వందేమాతరం స్కూల్ ఎదురు లైను, బరంపేట, రాజేశ్వరి నగర్, పెద్ద చెరువు, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

పై నెం. E.P. లో పై కోర్టు వారి నుండి ఇప్పటికీ మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయించగా మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోని కారణంగా శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. సదరు వాయిదా ది. 6-03-2025 న అయి ఉన్నది. కావున వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా ది. 6-03-2025

ఇట్లు .
ఎస్ ఎస్ నాగేంద్రబాబు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:610/ 2019

Between:
State Bank of India, RACPC, Guntur (Previously State Bank of Hyderabad, Etukuru Road Branch, Guntur amalgamated into State Bank of India) Rep. by its Manager - Recovery ....Plaintiff
And
Bolla Nageswara Rao ..... Defendant
To.
Bolla Nageswara Rao,S/o. Ramaiah, R/o. #24-17-117, Worker's Colony, Nallacheruvu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావాసమన్లు పంపించినను మీరు తీసు కొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:17-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీవకీలు గారి ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్టప్రకారం తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-03-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

DELIVERY NOTICE U/O. XXI R 35
IN THE COURT OF PRL CIVIL JUDGE (SENIOR DIVISION) :: GUNTUR
E.P NO.25/2023 IN O.S.NO.264/ 2015

Between:
Jonnalagadda Lavanya ...DHR/PLAINTIFF
AND
Shaik Zahera .... JDR/DEFENDANT
To
Shaik Zahera, W/o. Babavali,
R/o. Door No.5-60-1/5,
5/2 devapuram, Guntur-522 002

The DHR/Plaintiff filed the above petition against the JDR/Defendant for delivery of petition mentioned schedule property and that the DHR/Plaintiff sent notices to the JDR/Defendant number of times. The JDR/Defendant intentionally postponing and avoiding to take notice. As the things stood thus, the Hon'ble Court ordered for serving of notices dated 20-01-2025. Hence on 14-02-2025 at 10.30 AM either yourself or through an advocate appear before Hon'ble Court to present objections if any, failing which it will be treated as objection less and will be decided in your absence, and the same is informed through this notice.
(As per the orders of the Hon'ble Court)
Date of adjournment 14-02-2025

G.Jagadeesa Chandra Babu,
Advocate.
Door No.5-50-24A,
6/14 Brodipet Guntur.
Cell No. 9490450566

గురువుకి పంగనామాలు పెట్టిన ప్రబుద్ధుడు

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు - భారీ ఎత్తున నగదు, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఇంటికే కన్నం వేసిన ప్రభుద్ధుడ్ని తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండ 174గ్రాములు బంగారం, రూ.60 వేల నగదు, లక్షా50వేలు విలువ చేసే యాపిల్ కంపెనీ సెల్ఫోన్, రూ.2 లక్షల విలువచేసే బుల్లెట్ వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఆ మెరకు మంగళవారం మంగళగిరి దక్షిణ మండల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ

స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్‌లు

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మురళీకృష్ణ

మీడియాకు వివరాల తెలిపారు. తాడేపల్లి కేఎల్ రావు కాలనీకి చెందిన చల్ల నాగరాజు అలియాస్ పొట్టి, బోర దుర్గారెడ్డి విజయవాడలో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తారు. జల్సాలకు, వ్యసనాలకు అలవాటు పడిన వీరు ఇరువురు తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇరువురిలో దుర్గారెడ్డి తనకు విద్యాబుద్ధులు నేర్పించిన, ఉండవల్లి సెంటర్లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయురాలు శిల్ప ఇంట్లో చోరీకి తెగ బడ్డాడు. నాగరాజుకు కూడా ఈ దొంగతనంలో ప్రమేయం ఉంది. తాడేపల్లి, కుంచనపల్లిలో జరిగిన దొంగతనాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తాడేపల్లి పోలీసులను అప్రమత్తం చేశారు. డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో, తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు నేతృత్వంలో ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులు విజయవాడ భవానిపురంలో కూడా దొంగతనం చేసినట్లు పోలీసులు ముందు ఒప్పుకున్నట్లు చెప్పారు. విజయవాడ పోలీసుల కూడా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేస్తామని మురళీకృష్ణ తెలిపారు. తాడేపల్లి, కుంచనపల్లిలలో జరిగిన దొంగతనాలకు సంబంధించి ఇరువురి ముద్దాయిల నుండి 174 గ్రాములు బంగారం, రూ.60వేల నగదు, సెల్ ఫోన్, బుల్లెట్ మోటార్ సైకిల్ మొత్తం కలిపి రూ. 16 లక్షల రికవరీ చేసినట్టు డిఎస్పి తెలిపారు. ఈ కేసులు ప్రతిభ కనబరిచి చాకచక్యంగా నిందితులతో పాటు, పెద్ద ఎత్తున రికవరీ చేసిన ఎస్ఐలు జి శ్రీనివాసరావు, ఎస్ కే ఖాజావలి, సిబ్బంది ఏం సురేష్ కుమార్, విప్రసాద్ రావును ప్రత్యేకంగా అభినందించారు. నిందితులను బుధవారం కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్‌పి తెలిపారు.

తిరునాళ్లకు రావాలని రాజయ్యకు ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను ఈనెల 26న జరగ నున్న కోటప్పకొండ తిరునాళ్లకు రావాలని నరసరావు పేట కు చెందిన తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి, కోట ప్ప కొండ హిందూ మాదిగల అన్నదాన సత్రం అధ్యక్షురాలు మానుకొండ జాహ్నవి కోరారు. పెద్దకూరపాడు నియో జక వర్గం అత్తలూరు గ్రామంలో జరిగిన శుభకార్యానికి హాజ రైన రాజయ్యను మానుకొండ జాహ్నవి సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

త్రికోటేశ్వరుని జ్ఞాపికను అందజేస్తున్న ఈఓ చంద్రశేఖర్

కోటప్పకొండ తిరుణాళ్ల ఏర్పాట్లపై అలసత్వం వద్దు

దేవదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 26న జరగనున్న కోటప్పకొండ తిరుణాళ్ళ ఏర్పాట్లపై అలసత్వం వహించవద్దని దేవదాయ శాఖ కమీషనర్ కె.రామచంద్ర మోహన్ అధికారు లను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ రామచంద్ర మోహన్ కోటప్పకొండ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్, పూజారులు, సిబ్బందితో కలిసి సమీక్షించారు. ఏర్పాట్లను వేగ వంతంగా చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుం డా అన్ని సౌకర్యాలను కల్పించి తిరుణాళ్ళను విజవంతమ య్యేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ పూజా రులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

సిపిఎం అభిమాని సాంబయ్య కన్నుమూత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని పసుపులేటి సాంబయ్య(79) మంగళ వారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివ శంకరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శిలు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంక టేశ్వరరావు సాంబయ్య భౌతికకాయాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో తొలితరం కమ్యూనిస్టులలో పసుపులేటి ఒకరని అన్నారు. సిపిఎం నాయకులు కాజా సాంబశివరావుతో కలిసి సిపిఎం పోరాటాలలో సాంబయ్య విస్తృతంగా పాల్గొనేవారని నాయకులు గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - పెదనందిపాడు

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేసేం దుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య, ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని పెదనందిపాడు వ్యవసాయ అధికారిని బి.సుధారాణి తెలిపారు. సొంత పొలం ఉన్న ప్రతి రైతు నమోదు విశిష్ట గుర్తింపు సంఖ్య చేయించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. వీటికి కావలసినవి పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ లేదా 1- బి, ఆధార్ జిరాక్స్, ఆధార్‌కు లింక్ అయినా ఫోను తీసుకొని రైతు సేవా కేంద్రాలలో సంప్ర దించాలని తెలిపారు. మండలంలోని పరిటాలవారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏవో సుధారాణి

శనగ పంటలో కాయతొలుచు పురుగు కుంకుమ తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో కొనసాగుతున్న అన్నదానం

అన్నప్రసాదం వితరణలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం మంగళవారం 10వ రోజూ కొనసాగింది. జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయనే దాతగా ఉండి 120 మంది నిరుపేద రోగులకు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డా.శోభారాణి, సిఎస్ఆర్ఎమ్ఓ, సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల, మారెళ్ల స్వామి, సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నరేంద్ర వీరి ముత్తాత అప్పాపురపు నాగిశెట్టి ధర్మపత్ని మంగమ్మ పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని నరేంద్ర ఆర్థిక సాయంతో ఈ అన్నప్రసాదన చేపట్టారు. ఈ సందర్భంగా అప్పాపురపు నరేంద్ర మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన వైద్యశాల సిబ్బందికి, పెద్దలకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లక్ష్మణరావుకు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు, పోతు గంటి రామకోటేశ్వరరావు, పులిపాటి శ్రీరామమూర్తి, బుడ గాల సుబ్బారావు, దివ్వెల శ్రీనివాసరావు, గంజి వీరాస్వామి, మారేళ్ళ స్వామి, సూరే కోటేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, సోము లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వాహనాలను ఏకాగ్రతతో నడపాలి : డిటిఒ

వ్యాస రచనలో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వాహనదారులు డ్రైవింగ్ సమయాలలో రహదారి భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడుకోవాలని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి జి సంజీవ్ కుమార్ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలలో భాగంగా మంగళవారం న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిటిఓ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయాలలో వాహనదారులు ఏకా గ్రత పాటించాలన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అవగాహన కార్యక్రమానికి హాజరైన అతిథులు

గోకులం షెడ్డును పరిశీలిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధు లింగమూర్తి

గోకులం షెడ్లు పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

గోకులం షెడ్లను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధు లింగమూర్తి మంగళవారం పరిశీలించారు. మండ లంలోని లగడపాడు, గారపాడులో పశువుల షెడ్లు మరియు సిసి రోడ్డును చూశారు. పిడి మాట్లాడుతూ నీటిని నిలువ చేసే పనులను చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లుఎక్కువ మందిని పనిలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఏ గ్రామాల్లో అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండి పనిచేయకుండా ఉంటారో వారిపై చర్య లు తీసుకుంటామని తెలియజేశారు. పూర్తికాని 5 మినీ గోకు లాలు త్వరగా పూర్తి చేయాలని, పూర్తిచేసిన వాటికి పేమెం ట్ వెంటనే చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు, జేఈకి తెలిపారు. సత్తనపల్లి క్లస్టర్ ఇన్చార్జ్ ఏపిడి నారాయణ, ఏపీవో కోటేశ్వర రావు, టెక్నికల్ అసిస్టెంట్లు, జేఈ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పరీక్షలపై చర్చిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ జేడీ తాహెరా సుల్తానా

మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్

ప్రజాశక్తి - నాదెండ్ల

చిరుమామిళ్ల మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా మండ లంలోని చిరుమామిళ్ల ఏపీ మోడల్ పాఠశాలను మంగళ వారం ఏపీ మోడల్ పాఠశాల జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి 2025 సంవత్సరానికి సంబంధించి 10 తరగతి ఇంటర్ పరీక్షల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు ఈ చర్చల్లో బాపట్ల, పలనాడు జిల్లాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

తుళ్లూరు - మంగళగిరి బస్ సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు నుంచి మంగళ గిరికి బస్ సౌకర్యం కల్పించాలని ప్రయాణీకులు కోరు తున్నారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేయవలచి వస్తోందని వాపోతున్నారు. గతంలో తుళ్లూరు నుం చి మంగళగిరికి మూడు ఆర్టీసీ బస్సులు ఉండేవి. గిట్టుబాటు కావడం లేదంటూ ఆర్టీసీ అధికారులు వాటిని క్రమేపీ తగ్గిస్తూ కొంతకాలానికి మొత్తం బస్సుల రాకపోకలను నిలిపివేశారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పాలకులు, అధికారులు చెబుతున్న మాటలు ఆచరణలో కనబడడం లేదని ప్రయాణీకులు తీవ్రఅసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మంగళగిరి నుంచి అమరావతికి వెళ్లే ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో మంగళగిరి నుంచి నిడమర్రు, నీరుకొండ, పెదపరిమి, అనంతవరం, నెక్కల్లు, వడ్డమాను, పెదమద్దూరు మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రోడ్లు గుంతలమయం కావడంతో ప్రయాణం దుర్లభంగా మారిందని ద్విచక్ర వాహనదారులు సైతం వాపో తున్నారు. ప్రభుత్వం స్పందించి తుళ్లూరు - మంగళగిరి, మంగళగిరి - అమరావతి బస్సుల రాకపోకలను పునరుద్ధరిం చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గుండెకు భరోసా టెనెక్ట్ ప్లస్

గుండెపోటు వచ్చిన వారికి గోల్డెన్ అవర్‌లో సంజీవిని

రూ.45 వేల ఇంజెక్షన్ ప్రభుత్వాస్పత్రిలో ఉచితం

జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

డాక్టర్ బివి.రంగారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని, గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్‌లో టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా ప్రాణాలకు రక్షణ ఇస్తుందని జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ బివి.రంగారావు తెలిపారు. గతంలో కాస్త వయసు పైబడినవారిలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చిన తొలి గంటలో అత్యవసర ఇంజెక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఇది కాస్త ఖర్చుతో కూడిన వ్యవహారమని, ఐతే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గుండెనొప్పి రోగులకు స్వాంతన చేకూరేలా స్టిమి అనే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. తద్వారా రూ.45 వేలు విలువైన ఇంజెక్షన్‌ను ఉచితంగా అందించనుండడంతో పేద, మధ్య తరగతి ప్రజల భరోసా కల్పించినట్లు అయిందన్నారు. ప్రస్తుతం పల్నాడు జిల్లాలో 10 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఫిజీషియన్ స్పెషలిస్ట్ ద్వారా గుండె వ్యాధిగ్రస్తులకు ఈ ఇంజెక్షన్ ఇస్తామన్నారు. మరి కొంతమంది వైద్య సిబ్బందికి శిక్షణను కూడా ఇచ్చినట్లు తెలిపారు.

వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, కోచ్ శివకేశవ యాదవ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

వెయిట్ లిఫ్టర్ నీలంరాజు, కోచ్ శివకేశవకు ఎమ్మెల్యే సన్మానం

ప్రజాశక్తి- మాచర్ల

ఇటీవల జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విభాగంలో ప్రథమ స్థానం సాధించిన మాచర్లకు చెందిన వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, కోచ్ శివకేశవ యాదవ్‌ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించడం ద్వారా మచర్ల కీర్తిని కొమెర నీలంరాజు పెంచారన్నారు. పట్టణంలోని హనుమాన్ జిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకున్న నీలంరాజుతోపాటు పలువురు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించటం హర్షణీయమన్నారు. ఇలా రాణించే వారికి ప్రభుత్వం నుండి మంచి ప్రోత్సాహకాలు కూడా అందుతున్నట్లు వివరించారు. భవిష్యత్తులో పల్నాడు ప్రాంత క్రీడాకారులకు అండగా ఉంటామని, మరిన్ని పతకాలు సాధించి పల్నాడు కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింపజేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, హనుమాన్ జిమ్‌కోచ్ ఆదివిష్ణు యాదవ్, కొమెర శ్రీనివాసరావు, అనంత రాములు, వెయిట్ లిఫ్టర్ మంజుల అశోక్, మల్లికార్జునరావు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

నకరికల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 27న జరగనున్న పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను పల్నాడు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పి కె.శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. రాత్రి వరకూ ఈ పరిశీలన కొనసాగింది. నరసరావుపేట పట్టణం పల్నాడు బస్టాండ్ వద్దగల మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సత్తెనపల్లిలోని బాలికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు లోని జెడ్‌పి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పట్టభద్రుల ఓటర్లకు ఇబ్బంది కలగకుండా వరుస క్రమం ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండే విధంగా టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. అవాఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నరసరావుపేట, సత్తెనపల్లి ఆర్డీవోలు కె.మధులత, రమాకాంత్‌రెడ్డి, సత్తెనపల్లి తహశ్శీల్దార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ కె.షమీ, డీఎస్పీ హనుమంతరావు, రాజుపాలెం ఎస్ఐ వేణుగోపాల్, నకరికల్లు తహశీల్దార్ పుల్లారావు పాల్గొన్నారు.

'కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయండి'

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ పట్టణంలో సిఐటియు నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. అన్ని రంగా ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావిస్తూ పరిష్కారానికి ప్రభుత్వాపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వత్తిడి చేస్తున్నారని చెప్పారు. దీంతోపాటు ప్రత్యక్షంగా ఉద్యమాల్లోనూ పాల్గొంటున్నారని గుర్తు చేశారు. విలువలకు కట్టుబడి పనిచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులకు అందరూ మద్దతివ్వాలని, ఈనెల 27న జరిగే పోలింగ్‌లో లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, నాయకులు డి.శివకుమారి, కె.కోటేశ్వరరావు, సిలార్ మసూద్ పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారంలో సిఐటియు నాయకులు

చేతినిండా పని దొరక్క.. కడుపు నిండా అన్నం తినక..

- ఇసుక కొరతతో నిర్మాణ రంగంలో నిలిచిన పనులు
- ఇసుక దొరికినా వారంవారం పెరుగుతున్న ధరలు
- అడ్డాల్లో పని కోసం గంటల తరబడి కూలీల నిరీక్షణ
- పిలిచేవారు కరువై ఉసూరుమంటూ ఇళ్ల బాట
- ఉచిత ఇసుక మాటేమైందని కూటమిపై అసహనం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని చెప్పిన కూటమి మాటలు నీటి మూటలయ్యాయి. బంగారం ధరల్లాకే ఇసుక ధరలు కూడా పైపైకి పోతున్నాయి. 20 రోజుల కిందట రూ.700 ఉన్న టన్ను ఇసుక ధర ఇప్పుడు రూ.1100 నుండి రూ.1300 వరకూ అమ్ముతున్నారు. ఒక ట్రాక్టర్‌కు 4 టన్నుల ఇసుక పడుతుంది. రవాణా ఛార్జీలు రూ.200 కలిపి రూ.3 వేలకు కొద్దిరోజుల కిందటి వరకూ చిలకలూరిపేట పట్టణవాసులు కొనుగోలు చేశారు. వారం కిదంటి నుండి ధరల్లో మార్పులొచ్చాయి. టన్ను ఇసుక రూ.900 కాగా ట్రాక్టర్‌ను రూ.3800కు అమ్ముతున్నారు. ప్రస్తుతం టన్ను ఇసుక రూ.1100 నుండి రూ.1300కు పెంచారు. దీంతో కొనుగోళ్లు తగ్గి భవన నిర్మాణ పనుల్లో స్తబ్దత నెలకొంది.

కృష్ణానదిలోని ఇసు రీచ్‌ల నుండి ఇసుకును లారీల్లో తెచ్చి పట్టణ శివారులో డంప్ చేసి ట్రాక్టర్ల లెక్కన విక్రయిస్తుంటారు. భవన నిర్మాణంపైనే ఆధారపడి చిలకలూరిపేట పట్టణం కేంద్రంగా సుమారు 5 వేల మందికిపైగా కార్మికులున్నారు. వ్యవసాయ పనుల్లేని సీజన్‌లో అయితే ఈ సంఖ్య 7 వేల వరకూ ఉంటుంది. ప్రస్తుతం రోజుకు సుమారు 3 వేల మందికిపైగా పురుషులు, 1500 మంది వరకు మహిళల భవన నిర్మాణ పనుల కోసం పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పట్టణంలోని ఎన్‌ఆర్‌టి సెంటర్, కళామందిర్ సెంటర్, కృష్ణమహల్ సెంటర్లలోని హమాలీ అడ్డాలకు వచ్చి ఉదయం 6 గంటల నుండీ పనుల కోసం నిరీక్షిస్తుంటారు. పని దొరికితే మేస్త్రికి రూ.900, కూలీకి రూ.800 వరకూ దక్కుతుంది. లేకుంటే 9 లేదా 10 గంటల వరకూ పడిగాపులు గాచి ఉసూరుమంటూ వెనుదిరగాల్సిందే.

ఈనెల 6వ తేదీన ఇసుక రీచ్‌ల అనుమతులు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఇసుక సరఫరా సరిగా లేకపోవడం, కొద్దిపాటిగా అందుబాటులో ఉన్న ఇసుక ధరలు పెరగడం వల్ల నిర్మాణ దారులు కొనుగోలుకు అనాసక్తిగా ఉండడం, ఇంకా ధర పెరుగుతుందేమోనని వ్యాపారులు కావాలనే అమ్మకాలు తగ్గించడం తదితర కారణాలతో నిర్మాణ రంగంలో స్తబ్ధత నెలకొంది. పనులు చేయించుకోవాలనుకుంటే ఇసుక దొరకడం లేదు. కొంతమంది కావాలనే తమ నిర్మాణ పనులను వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కార్మికులను పనులకు పిలిచేవారే కరువయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి, పట్టణంలోని వివిధ ఏరియాల నుండి పొద్దునే పొట్టచేతపట్టుకుని పనుల కోసం వచ్చి కూర్చుంటున్న వారికి ఎదురు చూపులు తప్ప రూపాయి పని దొరకడం లేదు.

గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన ఇసుక విధానంపై విమర్శలు గుప్పించిన కూటమి నేతలు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను విస్మరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక సరఫరాకు ఇబ్బందుల్లేకుండా పునరుద్ధరిస్తే తమకు చేతినిండా పనిదొరికి కడుపునిండా అన్నం తింటామని, లేకుంటే తమ భార్యాబిడ్డలనూ అర్ధాకలితో ఉంచాల్సిన దుస్థితి వస్తుందని నిర్మాణ రంగంలోని కార్మికులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వానికి సరైన శ్రద్ధ, ప్రణాళిక ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

జిజిహెచ్ కార్డియాలజీ విభాగంలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వేర్వేరు ప్రాంతాలకు చెందిన కుమారి, ప్రభావతి అనే ఇద్దరు మహిళలు గుండె నొప్పితో ఇటీవల గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రాగా వారికి అరుదైన శస్త్ర చికిత్సలు చేసి వైద్యులు పూర్తి స్వస్థత చేకూర్చారు. వీరికి గుండె నాళాలలో కాల్షియం ఏర్పడి రక్త నాళాలు మూసుకొనడం ప్రభుత్వ వైద్యశాలలోని కార్డియాలజీ విభాగం వారు దానిని త్వరిత గతిన గుర్తించి ఇంట్రా వ్యాస్కులర్ అల్ట్రా సౌండ్ పద్ధతిని ఉపయోగించి కాల్షియం గడ్డలను ముక్కలు చేసి రక్త నాళాలను శుభ్రం చేసి రక్త ప్రసరణ జరిగే విధంగా చేసి రోగుల ప్రాణాలను కాపాడటం జరిగింది. ఇలాంటి వైద్యం బయట ప్రైవేట్ ఆసుపత్రిలో చేస్తే షుమారు 3.5 లక్షలు ఖర్చు అవుతుంది అలాంటి వైద్యాన్ని ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో చేశామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలిపారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నతాని శ్రీకాంత్, విభాగ వైద్యులు డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ బుచ్చి బాబు, డాక్టర్ శివ శంకర్, నర్సింగ్ సిబ్బందికి, రమణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి అధునాతన పద్ధతిని వినియోగించి ఇలాంటి వైద్యం చెయ్యడం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేయడం ఇదే ప్రథమమం అని తెలిపారు. రోగులు కుమారి, ప్రభావతి తమకు వైద్యం అందించిన కార్డియాలజీ విభాగం, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేసారు.

రోగులు కుమారి, ప్రభావతితో వైద్య బృందం

70వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశ క్తి -తాడేపల్లి

గత 70 రోజులుగా న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ముఖ్యమంత్రిని కోరారు. కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 70 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తాను అన్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి లోకేష్ జోక్యం చేసుకొని 350 కుటుంబాలతో ముడిపడి ఉన్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, ఎస్కే హరీష్, ఎం గురవయ్య, డి మాణిక్యరావు, యెహోషువ, టి దుర్గా భవాని, వై రమాదేవి, ఎం శివకుమారి, ఎస్ కే ఇమాంబి, వి రమణ, డి మల్లేశ్వరి, ఆర్ ఇస్రాయిల్, ఎండి రహీంతుల్లా, కే హగ్గయ్య, కె జి.కే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంపత్ కుమార్ కి వినతి పత్రాన్ని అందిస్తున్న ముగ్గురు మేయర్లు

గుంటూరు కమిషనర్‌పై విచారణ జరపాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విజయవాడ నగరంలో బుడమేరు వరద బాధితులకు సహాయం పేరుతో నగర కమిషనర్ రూ.9.23 కోట్లు పక్కదారి మళ్ళించారని దీనిపై సమగ్ర విచారణ జరపాలని గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కడప మేయర్ కే సురేష్ బాబు కోరారు. ఈమేరకు మంగళవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డిఎంఈ)పి సంపత్ కుమార్ ను మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుడమేరు వరదలకు చేసిన ఖర్చు వివరాలు తెలపాలని కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రశ్న వేయగా సమాధానం చెప్పకుండా నిబంధనలకు విరుద్ధంగా బాయ్‌కాట్ చేశారన్నారు. కౌన్సిల్ సమావేశాన్ని తప్పుదోవ పట్టించి కౌన్సిల్ జరగకుండా కమిషనర్ చేశారని ఆరోపించారు. కమిషనర్ చేసిన అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. కమిషనర్ చేసిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రజల సొమ్మును తిరిగి కార్పొరేషన్ కు జమ చేయాలని వారు కోరారు.

నిర్మాణానికి రుణ మంజూరు పత్రాలు అందజేసిన హడ్కో

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హడ్కో) ఇవ్వనున్న రూ.11 వేల కోట్ల రుణానికి సంబంధించిన మంజూరు పత్రాలను సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబుకు హడ్కో అధికారులు మంగళవారం అందజేశారు. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ఇంతకు ముందే ముంబైలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో హడ్కో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ మేరకు విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో కమిషనర్ ని హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్ (లా) ఎస్ ఎం శ్రీనివాస్, కె విజయ్ కుమార్ జాయింట్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) కలిసి రుణ మంజూరు పత్రాలను అందజేశారు. నాలుగు నెలల్లో రుణ అగ్రిమెంట్ వ్యవహా రాలను పూర్తి చేసుకోవాలని హడ్కో ప్రతినిధులు కమిషనర్‌ను కోరారు.

సిఆర్‌డిఎ కమిషనర్‌కు రుణ పత్రాలు అందజేస్తున్న హడ్కో అధికారులు

సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రెయినేజీ కార్మికులు

నమస్తే పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 12 నుండి 14వ తేదీలోపు నమస్తే పథకంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజి కార్మికులు తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందించడానికి వీలు కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, వివరాలకు 950537 8036 (ఎస్ఎస్‌టీం) నంబరులో సంప్రదించా లన్నారు. నిర్దేశిత అనుమతులు, పర్యవేక్షణ లేకుండా భూగర్భ డ్రైనేజీలోకి ప్రవేశించడానికి శిక్షణ లేని వ్యక్తులను నియమించడం చట్ట విరుద్ధమని, అటువంటి కార్మికులను నియమించుకున్న వ్యక్తి లేదా సంస్థపై భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. కావునప్రతి సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజీ కార్మికులు తప్పనిసరిగా నమస్తే పథకంలో నమోదు చేయించుకుని ప్రభుత్వాలు అందించే పలు ప్రయోజనాలు పొందాలని కోరారు.

నిందితులెవరో విచారణ జరపండి

తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో వైసిపి నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-తాడేపల్లి

వారం రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇంటి ముందు గార్డెన్ తగలబడిన విషయం విదితమే. ఈ ఘటనపై నిండితులు ఎవరో తేల్చాలని వైసిపి రాష్ట్ర నాయకులు నారాయణమూర్తి తన అనుచరులతో కలిసి మంగళవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమ దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని, పోలీసులే ఈ కేసు మిస్టరీని తేల్చాలని వైసీపీ నాయకులు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాడేపల్లి ఎస్ఐ ఎస్ కే ఖాజావలి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఇంటి వద్ద జరిగిన ఘటనలో సిసి ఫుటేజ్ ఆధారాలు ఇవ్వమని కోరినట్లు చెప్పారు. అడిషనల్ ఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ సీఎం ఇంటి వద్ద ఎటువంటి భద్రతా లోపం లేదని ఉన్నతాధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రమాద ఘటన పై ఇప్పటికే ఐదు బృందాలు గాలిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసు విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. సిసి టీవీ ఫుటేజ్ ప్రధాన ఆధారమైన హార్డ్ డిస్క్ అయినా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వివేక విద్యార్థి

ప్రజాశక్తి - తెనాలి

జెఈఈ మెయిన్స్ ఫలితాలలో వివేక జూనియర్ కళాశాల విద్యార్థి తూనుగుంట్ల పవన్ కుమార్ సత్తా చాటారు. పట్టణానికి చెందిన తూనుగుంట్ల వెంకటేశ్వరరావు పద్మావతి దంపతుల కుమారుడు పవన్ కుమార్ టెన్త్‌లో 567 మార్కులు సాధించాడు. ఇంటర్ విద్యను వివేక జూనియర్ కాలేజిలో చదువుతూ ఫస్ట్ ఇయర్‌లో 470 కి గాను 463 మార్కులు సాధించాడు. వివేక కాలేజిలోనే జెఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న పవన్ కుమార్ మంగళవారం విడుదలైన జెఈఈ ఫలితాల్లో 99.37 మార్కుల శాతంతో సత్తా చాటాడు. అత్యుత్తమ ర్యాంకు సాధించిన పవన్ కుమార్‌కు వివేక కాలేజి యాజమాన్యంతో పాటు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ వీరనారాయణరావు, కళాశాల అధ్యాపక బృందం ఉదయ్ కిరణ్, రామరాజు, వెంకటరత్నం, శ్రీనివాస్, బ్రహ్మం, సునీల్, మురళి, రాంబాబు, రాజీ, అక్షయ్, పాల్గొన్నారు.

పవన్ కుమార్ ను అభినందిస్తున్న వీరనారాయణరావు, తదితరులు

ఘనంగాచిల్లపల్లి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఏపీ మెడికల్ ఇన్ టెక్చర్ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణంలోని సీతానగరం శ్రీమద్ వీరాంజనేయ కోదండ రామాలయం సమీపంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు చిల్లపల్లికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ నాగేశ్వరరావు, జొన్న రాజేష్, లాల్ చంద్, పెనుమాక గ్రామం అధ్యక్షులు గిరి పాల్గొన్నారు.

లక్ష్మణరావు గెలుపు సామాన్యుడి గెలుపు

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కష్ణ గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థిస్తూ, విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ లక్ష్మణరావును పిడిఎఫ్ ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. లక్ష్మణరావు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపైనే కాక, రైతాంగం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పైన పని చేసిన శాసన మండలి సభ్యులని అన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన లక్ష్మణరావును గెలిపించుకోవడం ఎంతైనా అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ, రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, కెవిపిఎస్ నాయకులు నల్లపు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెదవడ్లపూడిలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని కోరుతూ మంగళగిరి రూరల్ మండలం పెదవడ్లపూడి గ్రామంలో ఇంటింటికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు నాయకులు నంబూద్రిపాద్, ఈ .అంబేద్కర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని పొన్నెకల్లు, తాడికొండ గ్రామాల్లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణరావు ను గెలిపించుకోవడం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఏరువ అంజిరెడ్డి, కార్యదర్శి చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

తాడికొండలో

నియామకపత్రం అందజేస్తున్న జాన్‌పాల్

మాల మహానాడు క్రోసూరు మండల అధ్యక్షులుగా జెల్ది నరసింహారావు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన జెల్ది నరసింహారావును మాలమహానాడు క్రోసూరు మండలం అధ్యక్షులుగా నియమించబడ్డారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, తన నియా మకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు సంఘం అభివృద్ధికి, దళిత వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు, నియోజకవర్గ నాయకుడు జెర్రిపోతు చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న మునిసిపల్ ఛైర్మన్, కమిషనర్

వ్యసనాలను దూరం చేయటానికి రాజయోగ ధ్యానం

ప్రజాశక్తి- మాచర్ల

బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఒక వినూత్నమైన విధానం ద్వారా వ్యసనాలను దూరంచేసే రాజయోగ ధ్యానం నేర్పటం సంతోషకరమని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహరావు, మునిసిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ఆడియో, వీడియోలు ప్రదర్శించే వాహనాన్ని మంగళశారం ఛైర్మన్ పోలూరి నరసింహరావు, కమిషనర్ వేణుబాబు ప్రారంభించి మాట్లాడుతూ వ్యసనాల వల్ల బాధలు తీరవనీ, ఆరోగ్యం మరింత దెబ్బ తింటుందని, కనుక ధ్యానం వల్ల సమస్యలు ఎలా అధిగమించవచ్చో వివరంగా తెలిపారని చెప్పారు. మాచెర్ల, దుర్గి, రెంటచింతల, వెల్దుర్తి, కారంపూడి మండలాల్లోని గ్రామాలలో రాజయోగ ధ్యానం బ్రహ్మ కుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ ద్వారా ఉచితంగా రోజుల కోర్సు రూపంలో నేర్పబడుతుందని నిర్వాహుకులు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉచితంగా అందిస్తున్న ఈ కోర్సు ద్వారా మానసికంగా దృఢ త్వాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ దీపాల మరమ్మతులు, నూతన విద్యుత్ దీపాలు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో వెలగని విద్యుత్ లైట్లు, జాతీయ రహదారి వెంట సెంట్రల్ లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు మంగళవారం అదేశాలిచ్చారు. డిఈఈ అబ్దుల్ రహీం పర్యవేక్షణలో ఏఎంజి నుండి జాతీయ రహదారి ఓగేరువాగు, కస్తూరిబాయి రోడ్డు, పట్టణంలో పలువార్డుల్లో వీధి దీపాలకి మరమ్మత్తులు చేపట్టారు. వెలగని వీధి లైట్లు తొలగించి నూతనలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఈఈ రహీం మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా వెలగని వీధిలైట్లు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మతులు చేపడతామని తెలిపారు.

వీధిలైట్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

శిలాఫలకంపై ఫొటోలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోండి

టిడిపి నేత గంగుల పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రం నరసరావుపేట ఎస్.పి కార్యాలయం వద్ద రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఇటీవల నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీ కష్ణ దేవరాయలు ఆవిష్కరించారు. కాగా శిలాఫలకంపై ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నరసరావుపేట ఎంపి లావు శ్రీ కష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఫొటోలను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంపై లింగంగుంట్ల టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా తొలగించాల్సి వస్తే కోడ్ ముగిసేంత వరకు లింగంగుంట్ల స్కూల్లో వైసిపి నాయకుల విగ్రహాలు, శిలాఫలకాలు ఉన్నాయని ఆ విగ్రహాలు, శిలాఫలకాలపై ఎన్నికల కోడ్ ముగిసే వరకు ముసుగులు వేయాలన్నారు. అన్ని విగ్రహాలకు, శిలాఫలకాలకు ముసుగులు వేసినట్లు ఇక్కడ కూడా వేసే అవకాశం ఉన్నప్పటికీ ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి జిల్లా కార్యాలయం ఎదురుగా టిడిపి చెందిన శిలాఫలకం ఉందనే నెపంతో వైసిపి వర్గీయులపై ఫోటోలను తొలగించి ఉంటారని ఆరోపించారు. శిలాఫలకంపైన వున్నా ఫోటోలను తొలగించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దిరెడ్డి కోరారు.

ఫొటోలు తొలగించిన శిలాఫలకం

వినుకొండలో ఈద్గా అభివృద్ధికి చర్యలు : చీఫ్‌విప్ జీవీ

ఈద్గాను అభివృద్ధి చేయాలని ముస్లిమ్ మత పెద్దల వినతి

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ముస్లిం మైనార్టీ ప్రతినిధుల వినతి మేరకు పట్టణంలో ఈద్గా అభివద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన మేరకు పెండింగ్ లో ఉన్న అంశాలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. వినుకొండ పట్టణంలో తిమ్మాయపాలెం రోడ్డులోని నమాజ్ కుంట వద్ద ఉన్న ఈద్గా అభివృద్ధికి సంబంధించి స్థానిక పట్టణ మత పెద్దలు, మర్కస్ మజిద్ ఏ అబూబకర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులను కలసి వినతి పత్రం అందించారు. పెరుగుతున్న జనాభాగా అనుగుణంగా ఈద్గా స్థలం సరిపోవడం లేదని, విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఆ పనులు ఇప్పటికే ప్రారంభించామని... అలానే సదర్ ఈద్గా సరిహద్దుల్లో ఆక్రమణలకు అవకాశం లేకుండా ప్రహరీ నిర్మాణం, నమాజ్‌కు అనువుగా మట్టితో లెవెలింగ్ చేయాల్సి ఉందని తెలిపాకు. వినుకొండ మునిసిపాలిటీ ద్వారా పనులు చేయించాలని చీఫ్‌విప్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన చీఫ్‌విప్ జీవీ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తామని భరోసా ఇచ్చారు.

వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం మత పెద్దలు

నేడు అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

ప్రజాశక్తి - అమరావతి

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 12, 13వ తేదీల్లో మండల పరిధిలోని ధరణి కోటలోనే జెబీ గార్డెన్‌లో రాష్ట్రస్థాయి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ పెద్దకూరపాడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సిపిఐ నియోజవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కారం వరకు తీసుకెళ్లేందుకు సాగిన సుదీర్ఘ పోరాటంలో సాధించుకున్న హక్కులను చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఉద్యమ రూపకల్పన చేసేందుకు బుధ, గురువారాల్లో ధరణికోటలోనే జెపి గార్డెన్‌లో రిగే అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి సమావేశాలకు ఆయా ప్రాంతాల్లో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు హాజరు కావాలని కోరారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, చంద్రశేఖర్ పాల్గొంటారని తెలిపారు బుధవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర అసోసియేషన్ సమితి సమావేశం ప్రారంభం కానున్నాయని తెలిపారు. సమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ అమరావతి మండల సిపిఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో డిటిఓ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డిటిఓ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

వాహన దారులు డ్రైవింగ్ సమయాలలో రహదారి భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడు కోవాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి జి. సంజీవ కుమార్ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శేషురెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కెసిపి ఆడిటోరియం, సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిటిఓ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయాలలో వాహనదారులు ఏకాగ్రత పాటించాలన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించి నప్పుడే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చు న్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలపై నిర్వ హిం చిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కెసిపి ప్లాంట్ జనరల్ మేనేజర్ వెంకట రమణ, రిటైర్డ్ ఆర్టీవో జి.విజయ పాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ నఫీజ్ బాషా

విద్యార్థినుల భద్రతపై అప్రమత్తత అవసరం

మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విద్యార్థినుల భద్రతపై పాఠశాల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక బాలయోగి బాలికల గురుకుల పాఠశాలను సీఐ పరిశీలించారు. పాఠశాలలోని సీసీ కెమెరాల పర్యవేక్షణపై అరా తీశారు. పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రిన్సిపాల్ మేరీ మంజులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేనిదే బయట వ్యక్తులను పాఠశాలలోకి అనుమతించరాదన్నారు. సీఐ వెంట విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ, సిబ్బంది ఉన్నారు.

కళ్యాణ మూర్తులు తిరుపమ్మ, గోపయ్య స్వామి

ఘనంగా లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం

ప్రజాశక్తి - దాచేపల్లి

పట్టణంలోని ముత్యాలంపాడు రోడ్డులో వేచి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 14 సంవత్సరాల నుండి ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త నల్లజర్ల నారాయణ తెలిపారు. ఆలయం ప్రాంగణంలో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణానికి, మహా అన్నదానానికి సహకరించిన గ్రామ పెద్దలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో దాచేపల్లి మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, కొప్పుల గిరి,తిరుపతిరెడ్డి, నర్రా పుల్లయ్య, దిలీప్‌కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ మెంబర్ షేక్ షరీఫ్, అనిశెట్టి రమేష్, పగడాల భాస్కర్ రావు, మునగా బ్రహ్మయ్య, నరసింహారావు సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టెనెక్ట్ ప్లస్ ఒక్క ఇంజెక్షన్‌తో గుండెకు భరోసా

తెనాలి జిజిహెచ్‌లో ఉచితంగా అందిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి తెనాలి

గుండె నొప్పి నివారించి బాధితుల ప్రాణాలను కాపా డటంలో టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ సంజీవనిలా పని చేస్తుందని తెనాలి జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి చెప్పారు. స్థానిక వైద్యశాలలో మంగళవారం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లకు, ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చిన గంటలోపు ఇంజక్షన్‌ను తీసుకో గలిగితే ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్లేనని చెప్పారు. దాదాపు రూ.45వేల విలువైన ఇంజక్షన్‌ను ప్రభుత్వం ఉచితంగా పేదలకు అందిస్తుందని, వైద్యశాలలో ఇంజక్షన్ అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ద్వారా వివరాలు నమోదు చేసి ఇంజక్షన్ చేసిన తర్వాత యాంజియో గ్రాం వుండే ప్రభుత్వ హబ్ వైద్యశాలకు రిఫర్ చేసి, వైద్యసేవలు అంది స్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ చేరే విధంగా ఆశా, హెల్త్ వర్కర్లు కృషి చేయాలని, ప్రతి ఇంట్లోనూ ఈ సమాచారం తెలిసి వుండేలా చర్యలు చేపట్టాల న్నారు. ఈ ఇంజక్షన్ వల్ల ప్రాణాల్ని కాపాడు కోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ డి.శ్రీకాంత్, డాక్టర్ టి.వినీల్, డాక్టర్ డాక్టర్ చలపతిరావు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ అపర్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి ఎన్సిడి స్టాఫ్‌నర్స్ సత్తార్, పరిపూర్ణ, హెడ్ నర్స్ శారద పాల్గొని పలుసూచనలు ఇచ్చారు.

అవగాహన సదస్సులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ సౌభాగ్య వాణి, సిబ్బంది

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాలలు

బాలలు బంగారం.. వారిని కాపాడుకుందాం

ప్రజాశక్తి - తుళ్లూరు

'బాలలు బంగారం..వారిని కాపాడుకుందాం.. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించిన జైలు శిక్ష తప్పదని' వక్తలు హెచ్చరించారు.మంగళవారం రాజధాని అమరావతి పరిధిలోని ఐనవోలు, మందడం జెడ్పి హైస్కూల్‌లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్, ఫిరంగిపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్, మందడం సెక్టార్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమం, వీధి నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రాఫ్ కో- ఆర్డినేటర్ జి వెంకట్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు జరగ కుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని, రాష్ట్రంలో 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. బాల్య వివాహాల కారణంగా ఆరోగ్య, ఆర్థిక,సామాజిక, శారీరక,మానసిక సమస్యలు వస్తాయని చెప్పారు. ఐనవోలు జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యా యులు ప్రభుదాసు మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలు అనేక రకాల వివక్షలకు గురవుతున్నారని అన్నారు. 18ఏళ్ల లోపు ఆడపిల్లలకు, 21 ఏళ్ల లోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, రెండేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని చెప్పారు. ఎవరైనా గ్రామాలలో బాల్య వివాహం చేయాలని చూస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100,టోల్ ఫ్రీ నెంబర్ 112కి ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సిబ్బంది శ్రీనివాసరావు, చంద్రకళ, చిరంజీవి, వెంకటేశ్వరరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి నాగత్రివేణీ, క్రాఫ్ స్టాఫ్ బ్యూలా, అంగన్వాడి వర్కర్స్ టి అన్నామణి, సరళ కుమారి, శ్రీదేవీ, వెంకటేశ్వరమ్మ, జ్యోతి, తనూజా, డ్వాక్రా మహిళలు,వీధి నాటక కళాబృందం సభ్యులు గంగాధర్, మాధవి, ప్రసాద్,శాంతి, తిరుపతిబాలాజీ, రాము, బాల బాలికలు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు అందజేస్తున్నఉమాశంకర్

పేదలకు వస్త్రదానం

ప్రజాశక్తి - చేబ్రోలు

'మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ బ్రిడ్జి కింద ఉంటున్న నిరుపేదలకు మంగళవారం దుస్తులు పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా శాస్త్రవేత్తల దినోత్సవం సందర్భంగా బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజల నుండి సేకరించిన పాత బట్టలకు విశిష్ట స్పందన లభించిందని తెలిపారు. నగర ప్రజలు స్వచ్ఛందంగా ముందు కొచ్చి తమ దగ్గర ఉన్న బట్టలను ఇచ్చిన ప్రతిదాతకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహిళా శాస్త్రవేత్తలందరికీ శుభాకాంక్షలని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ మెంబర్ పోలిశెట్టి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు భద్రావతి సమేత భావనఋషి కళ్యాణం

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణంలోని పద్మశాలియ బజార్లోని శ్రీ భద్రావతి సమేత భావన రుషి కళ్యాణం బుధవారం జరుగుతుందని నిర్వహణ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా రాత్రి గ్రామంలో బాణసంచాతో ఊరేగింపు ఉంటుందని చెప్పారు. 14వ తేదీ అన్న సంతర్పణ నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పారు.

అరవింద హైస్కూల్‌లో మోహినియాట్టం నృత్య ప్రదర్శన

విద్యార్థులతో నత్య రూపకం చేయిస్తున్న డాక్టర్ రేఖ రాజు

డాక్టర్ రేఖ రాజును సన్మానిస్తున్న హైస్కూల్ నిర్వాహకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్పైక్ మాకెయ్ సంస్థ ఆధ్వర్యంలో అద్భుతమైన మోహినియాట్టం కార్యక్రమం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో మంగళవారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రఖ్యాత నాచకళాకారుని డాక్టర్ రేఖరాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మోహినియాట్టం ప్రత్యేకతను కళాకారిని రేఖారాజు వివరించడంతోపాటు, వివిధ భంగిమలు, నృత్య కార్యక్రమాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ప్రదర్శించారు. రాజేష్ సంగీతం, ఫణికుమార్ మృదంగం, కుమార్‌బాబు వాయులీనము ప్రదర్శనతో మరింత ఆకర్షణీయంగా జరిగింది. మొదట కేరళ దేవాలయాల్లో మాత్రమే ప్రదర్శించబడే ఈ శాస్త్రీయ నృత్యరూపానికి, 19వ శతాబ్దం ప్రారంభంలో మహారాజా స్వాతి తిరునాళ్ కారణంగా విశ్వవ్యాప్త గుర్తింపు లభించిందని ఆమె తెలిపారు. మోహినియాట్టంలో సూక్ష్మమైన హస్తచేష్టలు, సున్నితమైన కాల భంగిమలు, గాఢమైన భావవ్యక్తీకరణ ప్రధాన పాత్ర పోషిస్తాయని డాక్టర్ రేఖ రాజు వివరించారు. అరవింద పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు ఇంద్రాణి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో నృత్యం ముఖ్యమైన భాగం కావాలని, కనీసం ఒక నత్య రూపాన్ని అయినా నేర్చుకోవాలని ఆమె అన్నారు. అనంత రం విద్యార్థులు రూపొందించిన చిత్రాలను కళాకారులకు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆల్ఫా హొటల్ వద్ద హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాల పై స్పెషల్ డ్రైవ్ మంగళవారం రాత్రి పట్టణ సీఐ వినోద్‌కుమార్ అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాల నడిపే వారిని ఆపి వారిని వెనక్కి తిప్పి పంపుతామని చెప్పారు. ఇకపై హెల్మెట్ లేకుండా ఎటువంటి వాహనాలు నడిపేందుకు అనుమతించమని సీఐ తెలిపారు. హెల్మెట్ లేకుండా జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న సిఐ వినోద్‌కుమార్

ఉత్కంఠగా సౌత్‌జోన్ క్రికెట్ పోటీలు

మళ్లీ ఓడిన ఏపీ,తెలంగాణ జట్టు - కర్ణాటక విజయం

కర్ణాటక రాష్ట్రం, కేరళ రాష్ట్రం జట్ల మధ్య మ్యాచ్

ప్రజాశక్తి - మంగళగిరి

విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతత్వంలో ఇండియన్ ఆడిట్స్, అకౌంట్ డిపార్టుమెంట్ ధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడి యంలో నిర్వహిస్తున్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025లో భాగంగా రెండో రోజు రెండు మ్యాచ్‌లు మంగళవారం ఉత్కంఠభరింతగా సాగాయి. ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలిమ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ యష్. కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్‌లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భర ద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3సిక్స్‌లు, 4ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్‌లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు.

మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్ధేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50 పరుగులు చేయగా అర్జున్ హెుయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్.నిఖిల అభినందించారు.

నేటి మ్యాచ్‌లు..

బుధవారం ఉదయం 9 గంటలకు కేరళ తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య జరగనున్నాయి.

మ్యాచ్ గెలుపొందిన ఆనందంలో తమిళనాడు జట్టు సభ్యులు

విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ తెరెస్సమ్మ

జెయంజె మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక జె.యం.జె అటానమాస్ మహిళా కళాశాలలో మంగళవారం ఈఫర్‌యు(ఇంగ్లీష్‌ఫర్‌యు) సంస్థ నిర్వ హించిన ప్రాంగణం ఎంపికల్లో 23 విద్యార్థినీలు ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ సిస్టర్ డాక్టర్ తెరెస్సమ్మ తెలిపారు. ఎంపికైనవారికి ఏడాదికి రూ 2 లక్షలు ప్యాకేజి ఇవ్వనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ వి ఈశ్వర్ రెడ్డి ప్రకటించారు. జె.యం.జె కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైనీ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ శారద మేరి, ప్లేస్మెంట్ అధికారి జె.జి. సుధాకరయ్య, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ ఇన్‌ఛార్జి పీడీగా కె.హీరాలాల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కె.హీరాలాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హీరాలాల్ ప్రస్తుతం జిల్లా నీటి యాజమాన్య సంస్థ లో ఫైనాన్స్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జ్ పథక సంచాలకులుగా అదనపు బాధ్యతలు చేపట్టారు.

కె.హీరాలాల్

అవినీతి ఆరోపణలతో గత పీడీ బాలునాయక్ సరెండర్

డ్వాక్రా సంఘాల రుణాల మంజూరులో రూ. 1 కోటికి పైగా అవకతవకలకు పాల్పడటం, కింది స్థాయి సిబ్బందిపై వేధింపులు, అవినీతికి పాల్పడిన సిబ్బందికి అండగా ఉంటున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవల కాలం వరకు పని చేసిన ప్రాజెక్టుడైరెక్టర్ బాలునాయక్‌ను ప్రభు త్వానికి సరెండర్ చేస్తూ జిల్లా రెవెన్యూ అధికారి మురళి గత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతి, అచ్చంపేట మండలాల్లో డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరులో, గురజాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టుల ఏర్పాటులో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డాక్టర్ విజయ

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.విజయ ఫిబ్రవరి 5 నుండి 7 వరకూ లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొ న్నారు. కాన్ఫరెన్స్‌లో డాక్టర్ విజయ 'భారత దేశంలో స్ట్రోక్ సేవల పురోగతి: నాణ్యమైన చికిత్స, ఉత్తమ పద్ధతులు, కొత్త విధానాలు' అనే అంశంపై ప్రసంగించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సింపోజియంలో భారత దేశంలో ప్రామాణిక స్ట్రోక్ సంరక్షణ విధానాలు, అక్రిడిటేషన్ ప్రక్రియలు పక్షవాత పేషెంట్లకు ఎలా మెరుగైన ఫలితాలు సాధించగలవో ఆమె వివరించారు. అలాగే డాక్టర్ విజయ అంతర్జాతీయ సహకారంతో ఆక్యూట్ స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌పై పంపిన ఒరిజినల్ పరిశోధనా పత్రానికి ఐఎస్‌సి 2025లో అత్యధిక స్థాయి ర్యాంకు గుర్తింపు పొంది ప్రతిష్టాత్మక పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ స్కాలర్ అవార్డును అందుకున్నారు. నోరు, పళ్లను శుభ్రంగా ఉంచుకోవటం ద్వారా బ్రెయిన్‌స్ట్రోక్, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ సంభవించే ప్రమాదాన్ని తగ్గించగలదని పరిశోధనలో తేలిన అంశంపై, పేషెంట్ హాస్పిటల్‌కి రాక ముందే కొన్ని ప్రత్యేక రక్త పరీక్షల ద్వారా పక్షవాతాన్ని నిర్ధారించే ప్రక్రియను కనుగొనటం, పిల్లల్లో వచ్చే పక్షవాతాలు గల కారణాల గురించి సదస్సులో చర్చించారు.

డాక్టర్ విజయ

నేడు నరసరావుపేటకు రానున్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సుప్రీంకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేడు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణానికి రానున్నారు. నరసరావుపేట న్యాయవాద సంఘ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది హైకోర్టు డిజిగ్నేటెడ్ సీనియర్ కౌన్సిల్ జిఎల్‌వి రమణమూర్తి కి నిర్వహించనున్న గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జస్టిస్ చలమేశ్వర్, విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వి.ఆర్.కె కృపాసాగర్ హాజరుకానున్నారు.

గ్రేడ్ సర్టిఫికెట్ చూపుతున్న ప్రిన్సిపాల్ తదితరులు

చలపతి కాలేజీకి ఎన్‌పిటిఎల్ ర్యాంకింగ్‌లో ఎ గ్రేడ్

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఇంజినీరింగ్ కాలేజికి ఐఐటి మద్రాసు వారు విడుదల చేసిన జాతీయ స్థాయి స్వయం ఎన్‌పిటిఎల్ ర్యాంకింగ్‌లో 'ఎ' గ్రేడ్ లభించిందని కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు తెలిపారు. స్వయం ఎన్‌పిటిఎల్ విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కనబరిచిన విశేష ప్రతిభకు గుర్తింపుగా వరుసగా మూడోసారి చలపతి కళాశాల జాతీయ స్థాయిలో వందలోపు ర్యాంకు సాధించి 'ఏ' గ్రేడు కైవసం చేసుకుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌పిటిఎల్ నిర్వహించిన వివిధ రకాల జాతీయ స్థాయి కోర్సుల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విజయవంతంగా కోర్సులు పూర్తి చేసి, 1519 మంది కోర్సు సర్టిఫికెట్లు పొందారని తెలిపారు. వీటిలో 32 మంది కోర్సు టాపర్లుగా నిలిచారన్నారు. వీటితోపాటు కొంత మంది గోల్డ్, 251 మంది సిల్వర్, 1071 మంది ఎలైట్ గ్రేడుల్ సాధించారన్నారు. కళాశాల సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌పిటిఎల్ కోర్సులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకునేందుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈకోర్సుల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఉద్యోగాలు సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అవార్డు రావటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లపై ఉమ్మడి జిల్లా అధికారులతో ఆర్వో సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపిఓలు, అదర్ పిఓలకు ఈవారంలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించడం, ఎన్నికల అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలింపు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతోపాటు, ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా ప్రింటింగ్, డిస్ట్రిబ్యూషన్, బ్యాలెట్ పేపర్ ముద్రణా జిల్లా ఎన్నికల అధికారి, గుంటూరు వారు చేపట్టడం జరుగుతుందన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల అధికారి వారితో సమన్వయం చేసుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న రిటర్నింగ్ అధికారి

జెఇఇ మెయిన్స్‌లో ఆలిండియా టాపర్‌గా భాష్యం విద్యార్థి సాయిమనోజ్ఞ

ప్రజాశక్తి-గుంటూరు

జెఇఇ మెయిన్స్-2025 జనవరి ఫలితాల్లో భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం విడుదల చేసిన జెఇఇ మెయిన్-2025 సెషన్-1 ఫలితాలలో భాష్యం విద్యార్థి గుత్తికొండ సాయిమనోజ్ఞ వంద పర్సంటైల్‌తో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాపర్‌గా నిలవటంతోపాటు తెలుగు రాష్ట్రాల నుండి వంద పర్సంటైల్ సాధించిన విద్యార్థిగా చరిత్ర సృష్టించిందన్నారు. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడగా భాష్యం విద్యార్థి సాయి మనోజ్ఞ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా టాపర్‌గా నిలవటం భాష్యం విద్యాసంస్థలకే కాకుండా తెలుగు రాష్ట్రాలకే గర్వకారణం అన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రతి ఏటా అంచనాలకందని ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఈ సంచలన విజయాలకు భాష్యం ఐఐటి ఫౌండేషన్ కరిక్యులమే కారణం అని, విద్యార్థులకు, అధ్యాపకులకు చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్‌లు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాష్యం ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ప్రోగ్రామర్ ఆనంద్, సాయి మనోజ్ఞ తల్లిదండ్రులు కిషోర్‌చౌదరి, పద్మజ పాల్గొన్నారు.

సాయి మనోజ్ఞను అభినందిస్తున్న హనుమంతరావు, తదితరులు

ఆర్‌విఆర్ జెసిలో ఎన్‌సిసి క్యాడెట్లకు వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

రక్షణ (డిఫెన్స్) రంగంతోపాటు, ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాలకు ఎన్‌సిసి విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుందని ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఎన్‌సిసి విద్యార్థులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ శిక్షణ ద్వారా అభ్యర్థులు పొందే వివిధ రకాల సర్టిఫికెట్ల ప్రాధాన్యతను వివరించటంతోపాటు, వాటిని సులభంగా పొందే మార్గాలను సూచించారు. సామాజిక సేవలో ఎన్‌సిసి విద్యార్థుల పాత్ర అభినందనీయం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని కొనియాడారు. ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ తదితర డిఫెన్స్ విభాగాలలో తమ కళాశాల విద్యార్థులు ఉన్నతస్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుండటం గర్వకారణం అని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కల్నల్ చంద్రశేఖర్

విజ్ఞాన్స్, ష్నైడర్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ష్నైడర్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్‌తో, వీసీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో దేశంలోని మొత్తం అకడమిక్ ఇనిస్టిట్యూట్‌లలో 'గ్రీన్ యోధ' మీద అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మొట్ట మొదటి యూనివర్సిటీ తమదేనని పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం వలన ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ తమ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు ఆటోమేషన్ సెంటర్, స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ ఉద్యోగులకు తమ యూనివర్సిటీలో ఎంటెక్, ఎంబీఏ (రీసెర్చ్) ప్రోగ్రామ్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని శ్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్లు పవన్ అన్నవరం, చైతన్య వీఎన్ఎస్, జనరల్ మేనేజర్ రమేష్ ధావల, డెప్యూటీ జనరల్ మేనేజర్ జీ.కరుణ, మేనేజర్ ఎం.మనీందర్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు